

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 12 మే 2025 | 9 పేజీలు


# హెల్త్ కేర్ హబ్‌గా జగిత్యాల

- డయాలసిస్ సెంటర్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు
- జగిత్యాల ఆసుపత్రికి ఎమ్మారై స్కాన్ మంజూరు
- డాక్టర్లు సకాలంలో వైద్య సేవలు అందించాలి
- విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను అత్యుత్తమ హెల్త్ కేర్ హబ్ గా తీర్చి దిద్దటానికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్. రాజానరసింహ పేర్కొన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో మెడికల్ &హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ డీఎంఈ పరిధిలో ఉన్న ఆస్పత్రుల బలోపేతంపై ఆయా విభాగాల అధికారులతో సుధీర్గంగా చర్చించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అన్ని వివరాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారుల నుంచి ఆసుపత్రులు పనితీరు వైద్యుల సేవలు ప్రజల స్పందన ఇబ్బందులు దవాఖానాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన వైద్య పరికరాలు అందజేస్తామన్నారు. జగిత్యాల జనరల్ హాస్పిటల్‌కు ఎమ్మారై స్కాను. మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో గల మూడు డయాలసిస్ సెంటర్లలో రోగులకు అత్యుత్తమైన సేవలు అందించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని (మిగతా 2లో)








## EAPCET 2025 ఫలితాలలో

# "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

EAPCET – 2025 ఇంజనీరింగ్, అగ్రీకల్చర్, ఫార్మసి ఫలితాలలో మా "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారు. బి. వర్షిత్ 203, అదిబా పిర్ధోజ్ 206, యమ్. ప్రణీత్ 250, కె. మనోజ్ కుమార్ 286, బి.శ్రీ నిత్య 296, జి. కౌషల్ ప్రియ 339, జి. రిషిత 438, జె. అనుష 447, కె. అర్చన 485, యమ్.డి. అబ్దుల్ జిషాన్ 551, సి. హెచ్. శ్రీనిది 567, కె. విరేంద్ర ప్రసాద్ 572, యమ్. రోహిత్ రెడ్డి 606, అబుఉ మేర్ 614, హాస్నమహవిష్ 639, పి. శ్రీనిత్యరెడ్డి 704, కె.శ్రీరామ్చరణ్ 732, కె. హాసిని 735, రాంసకోరిన్ 738, డి. సుమగ్జయ 752, ఎల్. శరణ్య 762, జి. సింధు 763, బి. అభిజ్ఞ 801, జె. వామిక 807, వి. అక్షయ్ 831, డి. హరిశంకర్ 838, బి. భువనకృతి 839, ఏ. శశిప్రితమ్ 853, కె. సాయిశ్రేయాన్రెడ్డి 908, వి. హృషికేష్ 920, మహ్మద్ సఫ్రోజ్ 927, కె.గాయత్రి 992, ఏ.శ్రీనిజరెడ్డి 997 వ ర్యాంకు సాధించారు.33 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 72 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 105 మంది విద్యార్థులు (మిగతా 2లో)



# హెల్త్ కేర్ హబ్‌గా జగిత్యాల

**(మొదటి పేజీ తరువాయి)**

సూచించారు. ఉత్తర తెలంగాణకు కీలక జిల్లా అయిన జగిత్యాల జిల్లాను వైద్య పరంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వైద్యులు బాధ్యతయుతంగా పని. చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూటికి నూరు శాతం డెలివరీలను ప్రోత్సాహించాలని ఆదేశాంచారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఇందుకు గ్రామ గ్రామాన అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్ ప్రమాద బాధితులకు జగిత్యాల ధర్మపురి పరిధిలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామనీ వెల్లడించారు. జిల్లాలో సెంట్రల్ డ్రగ్ సెంటర్ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డ్రగ్ సెంటర్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. జగిత్యాల డయాలసిస్ సెంటర్లో రోగులకు మరింత అత్యుత్తమైన సేవలు అందేలా పకడ్బం దీగా వైద్యులు వైద్య సేవలు అందిం చాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ అత్యుత్తమైన సేవలందించాలని సూచించారు. సకాలంలో వైద్య సేవలు అందించని వైద్య అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అయితే అధికారులు, సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వాసుపత్రుల్లో అత్యాధునికమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా వాటిని సద్విని చేసుకోవాలని కోరారు. ప్రభుత్వాసుపత్రులను మరింత ప్రజల ఆదరించాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిఎం అండ్ హెచ్ ఓ డా. ప్రమోద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఖాద్రి జి జి హెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. సుమన్, జిల్లా కు చెందిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## EAPCET 2025 ఫలితాలలో

# "అల్ఫోర్స్" చారిత్రత్మక విజయం

**(మొదటి పేజీ తరువాయి)**

3,000ల లోపు ర్యాంకులు, 192 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేయుచున్నాను. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నాను. ఈ మధ్య ప్రకటించబడిన IIT (MAIN) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించింది. 461 మంది విద్యార్థులు IIT (ADVANCED)కు అర్హత సాదించడం "అల్ఫోర్స్" మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యా బోదన, నిరం తర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘన విజయాలు సాదించ గలుగుతుంది.రాబోయే IIT (ADVANCED), NEET ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. EAPCET-2025 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా



"అల్ఫోర్స్" చిన్నారులను వారి తల్లిదండ్రులను నేను మనః స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

## EAPCET-2025 ఫలితాలలో

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ర్యాంకుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

EAPCET -2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుతప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారనీ చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి తెలిపారు. ఎప్సెట్ ఫలితాలలో గోకులకొండ వైష్ణవి 810, బి. మనోఘ్న 968, బి. సాత్విక్ 1142, పి. స్ఫూర్తిశ్రీ 1527, బి. శ్రావణి 1803,పి. బ్లెస్సీ సుసన్ 2106, పి. చందన 2165, పి. భరత్రెడ్డి 2815, పి. అజితేష్3016, కె. అనూహ్య 3503, వి. ప్రవీణ్ 3623, డి. రిషి 3996, జి. అర్చన4171, అర్ శ్రీయాన్ 4246, వి. శివాణి 4570, బి. స్రవంతి





4957,5000 లోపు 16 ర్యాంకులు ఇంకా 10000ల ర్యాంకుల లోపు 51 విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.ఎపిసెట్-2025 లో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను చైర్మన్ శ్రీ ముద్దసాని రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా తోడ్పడిన మా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల అధ్యాపక బృందానికి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎప్‌సెట్, అగ్రికల్చర్ ఫలితాలలో కరీంనగర్ నారాయణ విద్యార్థికి 173 వ ర్యాంక్

**సూర్య కరీంనగర్**

ఎప్ సెట్ పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు విజయ పరంపరను కొనసాగించారు. ఎప్ సెట్ అగ్రికల్చర్ ఫార్మా విభాగంలో 160కు గాను 109 మార్కులతో చందు 173 ర్యాంకుతో జిల్లా మొదటి స్థానంలి సాధించాడు, 86 మార్కులతో డి ఆదిత్య 1304 ర్యాంకు సాధించాడు.84 మార్కులతో కే.సంజీవ్ 1604 ర్యాంకు సాధించాడు. 78 మార్కులతో ఏ.జగదీష్ 3520 ర్యాంకు సాధిం చాడు.69మార్కులతో వి.కిషోర్7459 ర్యాంకు సాధించాడు. 65 మార్కులతో డి.మీరా శ్రీ 10541 ర్యాంకు సాధించాడు. . ఇట్టి కార్యాక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ కుంట రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ రవి, ఏవో ఏ.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి అత్యుత్తమా ఫలితాలు సాధించినా విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందన్ని నారాయణ విద్య సంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, కోర్ డీన్ ఎన్ నటరాజన్ అభినందించారు.






# గ్రామీణ ప్రాంతం ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం

**- ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

**సూర్య గంగాధర**

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తాజా, మాజి సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి అన్నారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామాన్ని ఎంచుకొని బిగ్ టివి వారి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,వివిధ రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామంలోని పేషంట్లు ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొనగా వైద్యులు వారిని పరీక్షించి షుగర్,బీపీ,ఈసీజి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారని అన్నారు,ఇలాంటి కార్యక్రమాలు బిగ్ టీవీ మరిన్ని నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా బిగ్ టీవీ ఛానల్ కు సన్ రైజ్, స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్,స్టార్ ఉమెన్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు ,సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షులు గా తాటిపెల్లి అంజయ్య

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకు న్నారు.ప్రతి రెండు సంవత్స రాలకు ఒకసారి నూతన కమిటిని ఎన్నుకుం టారు.ఎన్నికల అధికారు



లుగా సిరిపురం ఆనందం, పిట్టల లచ్చన్న, తుమ్మ ఆనందం వ్యవహరించగా అద్యక్షులుగా తాటిపెల్లి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే గౌరవ అద్యక్షులుగా వాకర్స్ క్లబ్ ఫౌండర్ గుర్రం సంజీవరెడ్డి,వైద్యుల రాజిరెడ్డి పీజీహెచ్ ఎం ,ఉపాద్యాక్షులుగా యెలిగేటి సురేష్, మహేశుని మల్లేశం ప్రధాన కార్యదర్శగా దండెలింగన్న,జాయింట్ సెక్రటరీగా దండె సత్యానందం, సిరిపురం తిరుపతి, మొలుమూరి రమేష్,కోశాధికారి గా దూస రాము ప్రచార కార్యదర్శిగా బొద్దుల కిషన్,కార్యవర్గ సభ్యులుగాపిట్టల లచ్చన్న, దుంపేటి వెంకటేశం, కాసం శ్రీనివాస్, మంచికట్ల విఠల్, సంబోజి రాజేష్, పోతు రాజు, తొడుపునూరి లక్ష్మయ్య, ముద్దం తిరుపతి,గుర్రం చంద్రారెడ్డి, యామ పోచమల్లయ్య, యెన్నం లహరి,బొల్లం సాంబమూర్తి, ఎండీ జహీర్, యెలిగేటి నాగరాజు,ముఖ్య సలహాదారులుగాగుర్రం హన్మంతరెడ్డి,గుర్రం మల్లారెడ్డి కొల్లూరి ఆనందం,కటుకం మల్లిఖార్జున్, వడ్లురి లచ్చయ్య పెరుమండ్ల గంగయ్య,సామల రాజు,చీకట్ల కుమార్ఎన్నికయ్యారు.

# నేటి నుండి కిట్స్ లో ఎన్.సి.సి జాతీయ స్థాయి అడ్వాన్స్డ్ లీడర్ షిప్ క్యాంప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులకు ఈ నెల 12 నుంచి 25 తారీకు వరకు జాతీయ స్థాయి అడ్వాన్స్డ లీడర్ షిప్ క్యాంపును నిర్వహిస్తున్నామని కరీంనగర్ లెఫ్ట్ నెంట్ కల్నల్ ఏ.కె. జయంత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో ఎన్.సి.సి క్యాడేట్లకు భారత సాయుధ దళాలలో ప్రవేశానికి కావలసిన శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి బాల, బాలికలు, క్యాడేట్స్ 310 మంది శిక్షణ తీసుకుంటారని అన్నారు. తెలంగాణ నుండి కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుండి వచ్చే విద్యార్థులు హాజరవుతారని అన్నారు. ఈ శిబిరంలో పర్సనాలిటీ డెవలప్ మెంట్, లీడర్ షిప్ క్వాలిటీస్, ఎస్.ఎస్.బి ట్రైనింగ్, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్ ఫీల్డ్ క్రాప్ టు బాటిల్ క్రాఫ్ట్ మొదలగు వాటిలలో శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ శిబిరాలకు కావలసిన ఏర్పాట్లను నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి అధికారులు మేజర్ సాగర్ సింగ్, సుబేదార్, సూర్య ప్రకాష్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి అధికారి అధికారి మేజర్ డాక్టర్ కె. రవీంద్ర బాబు లు పర్యవేక్షిస్తారని అన్నారు.

మా అనాధ వృద్ధాశ్రమంలో...

# ఘనంగా "అమ్మ" దినోత్సవ వేడుకలు...

**- వృద్ధులకు స్వీట్లు తినిపిస్తున్న నిర్వాహకులు నంది అవార్డు గ్రహిత మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో అనురాగం ఆత్మీయుల మధ్య ఘనంగా "అమ్మ" దినోత్సవ వేడుకలు ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పేగు తెంచుకొని పురుడు పోసుకున్న పుత్రులు దూర మైన తల్లులకు దేవుడిచ్చిన కొడుకుగా తన మా వృద్ధాశ్రమంలో అక్కున చేర్చుకుని ఆత్మీయనురా గాలను పంచుతూ పంచుకుంటూ అందరి పుత్రు డై ఆదరిస్తున్న మల్లు గారి నర్సయ్య గౌడ్ మాతృ దినోత్సవ వేడుకలు ప్రేమాభి మానాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లు గారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, అమ్మ జన్మకు కారణమన్న సత్యం అందరికీ తెలిసిన అమ్మ లేనిదే మనిషి మనుగడ ఉండదన్నది అర్థమైన కూడా పిల్లలు తల్లిని భారంగా భావించి నిరాధారణకు గురిచేస్తూ క్షమించరాని పాపాన్ని మూట కట్టుకోవడం సరికా దన్నారు. ఎంత ఎదిగినా మన ఊపిరి ఉన్నంత వరకు అమ్మను చిన్నచూపు చూడటం విసుక్కోవడం పట్టించుకోక పోవడం అవమానపరచటం వంటి ద్వారా అమ్మ మనస్సును కృంగదీ యడం మానవ ధర్మం కాదన్నారు. అమ్మ అను రాగానికి దూరమైన జీవచ్ఛవంలో బ్రతకడం కుడదని అమ్మ కొన ఊపిరి వరకు నీడగా తోడుగా అండగా నర్సయ్య గౌడ్ ఉండాలన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థి సంచలన వాఖ్యలు

**సూర్య చందుర్తి**



కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు,వేముల బాలయ్య,బొమ్మ సురేష్, ఏనుగు ఆదిరెడ్డి,ఎర్రోజు మోహన్ చారి,కంచర్ల గంగచారి, సామ కవిత, మరుపాక భారతి, శైలజ, నర్మద, అరుణ, రత్న కుమారి, రాజేశ్వరిలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాప కాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా చందుర్తి మండలానికి చెందిన తెలంగాణ దిన పత్రిక విలేకరి మాట్లాడుతూ, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదవకపోతే నేను నక్సలైట్‌ను అయ్యే వాడినని సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీ శిశు మందిర్ విద్యా బుద్ధులు నేర్పింది క్రమ శిక్షణ నేర్పింది అంటూ చెప్పుకొచ్చారు. నన్ను మంచి మార్గంలో నడిపిం చిందాంటూ, తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షుడిగా కోడె రమేష్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షుడిగా మండ ల కేంద్రానికి చెందిన కోడె రమేష్ ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా కోడే రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడి పని చేస్తాన న్నారు. బిజెపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటు పడతానని అన్నారు. నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులతో పాటు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- ఏఈ రమేష్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని భూక్య తండా 11 కెవి పరిధిలో సోమ వారం రేపు కరెంటు ఉండదని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పరమత్తులో కారణంగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు

**సూర్య కోనరావుపేట**



తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలి చారు. పూర్వ విద్యార్థులు.కోనరావుపేట మండలం సుద్దాల జడ్పీ సెకండరీ పాఠశాలలో 2004-05 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆదివారం ఆర్థిక సాయం అందచేశారు. తమ స్నేహితురాలు కొండ కవిత భర్త అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమచేశారు.అలా పోగు చేసిన రూ.15 వేల నగదును కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామం లోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆమె ఇద్దరి కూతుళ్ళ చదువుకు ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులు జిన్న అనిల్, కచ్చకాయల మహేష్, ఎర్రవెల్లి నరేష్, కనక సిద్ది రాములు,జిన్న బాబు, అలిపిరి మధు,మ్యాకల బాబు తదితరులు ఉన్నారు.

## హిందూ హృదయ సామ్రాట్ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్

**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేడు ఆయన జన్మదిన వేడుకలు**

**సూర్య కొత్తపల్లి**

హిందూ హృదయ సామ్రాట్ బెజ్జంకి శ్రీకాంత్ నేడు జన్మదిన వేడుకల సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేడుకలకు ఆయన అభిమానులు సిద్ధమవుతున్నారు. హిందూ వాహిని ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా అనేక సంవత్సరాలుగా హిందువుల గొంతుక గా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన అభిమానులను సంపాదించుకున్నారు. అంతేకా కుండా ఆయన రాష్ట్ర బాడి బిల్డర్ గా న్యాయవాదిగా ఎంతో మందికి మందికి అనేక రకాల సేవలు నిర్వహించాడు. చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ భావాలతో ఆకర్షితుడై అనేక కార్యక్రమా లలో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో రెండుసార్లు స్వర్ణ పథకం సాధించారు కరీంనగర్ జిల్లా మొట్టమొదటి మిస్టర్ మోడల్ గా గెలుపొంది చరిత్ర సృష్టించారు. చెడు అలవాట్లకు దూరంగా యువత ఉండాలని ఎన్నో కౌన్సిలింగ్ సమా వేశాలు నిర్వహించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్‌లో నిస్వార్థ సేవకుడిగా మంచి పేరు ను సంపాదించుకున్నారు. ప్రతి ఏటా నిరుపేద విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు గో సేవ కేంద్రాలలో గడ్డి వితరణ చేయడంలో అందరికంటే ముందుండే మహోన్నత వ్యక్తి, ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో అనేకమైన అన్నదాన కార్యక్రమాలు వృద్ధాశ్రమాలలో, అనాథ శరణాలయాలలో నిర్వహిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు యువత విద్యార్థుల మన్ననలను పొందుతున్నారు. ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహోన్నతమైన వ్యక్తి బెజ్జంకి శ్రీకాంత్ భవిష్యత్తు ఎన్నో లక్ష్యాలను చేరుకోవాలని ఆయన అభిమానులు తెలిపారు.

## యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**సూర్య బోయినపల్లి**



ఇటివల కాలంలో బోయినపల్లి మండల కేంద్రంలో మరణించిన సందరగిరి రాకేష్,లక్ష్మీ బాయి కుటుంబాలకు,అనారోగ్యంతో బాధపడుతున్న మ్యాన రమేష్ కుటుంబానికి ఒక్కో కుటుంబానికి 3000/-రూపాయలు బోయిన పల్లి యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ మిత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇలాగే మంచి మార్కులు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

**- నార్కోటిక్స్ ఎస్పీ భూక్య రామ్ రెడ్డి నాయక్ భూక్య విజయ**

**సూర్య వీర్నపల్లి**





వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తండ గ్రామంలో ఇటీవల పదవ తరగతి ఇంటర్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు నార్కోటిక్స్ ఎస్పీ భూక్య రామ్ రెడ్డి నాయక్ భూక్య విజయ తో కలిసి విద్యార్థులకు ఆదివారం సన్మానించారు.దుమా నాయక్ సేవ సమితి ప్రారంభిస్తారు. నార్కోటిక్స్ ఎస్పీ భూక్య రామ్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ఇలాగే మంచి మార్కులు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఎస్పీ, విద్యార్థులు తండా వాసులు, రాకేష్ గౌడ్, గజ్జల ప్రశాంత్, సీతారాం నాయక్ తండ మాజీ సర్పంచ్ రవి నాయక్ ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మాధవుని లక్ష్మి రామరాజు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లెకు చెందిన మరాఠి రాజు రజిత దంపతుల కుమారుడు హర్ష వర్ధన్ నవోదయలో సీట్ సాధించినందుకు మెమెంటుతో పాటు నూతన డ్రెస్ చెన్న మాధవుని లక్ష్మి రామరాజు బహుకరించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు.

## రామన్నపేటలో సి సి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో ఈజిఎస్ ద్వారా మంజూరు కాబడిన సిసి రోడ్లనిర్మాణానికి ఆదివారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీమరాజ్ కళ్యాణి కనకరాజు భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా కనకరాజు మాట్లాడుతూ సిసి రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఆశీస్సులు రామన్నపేట గ్రామం మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదిగంపల్లి కిషన్,తిప్పని శంకర్,నారాయణ,బొడ్డు తిరుపతి,రాజయ్య, భూమయ్య,కొత్త శ్రీనివాసరెడ్డి, చిన్నవేణి రవి,దుమ్మ నర్సయ్య, శంకర్, పత్తిపాక రాజయ్య,బాలయ్య, చింతకింది శంకర్,తిప్పని భూమయ్య, గంగయ్య, గుండోజి శీను,బాబు, భీమరాజు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఒక సామాజిక విప్లవకారుడు

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సూర్య జగిత్యాల ప్రతినిధి

అంబేద్కర్ ఒక సామాజిక విప్లవకారుడు అని, అలాంటి మహనీయుడుని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణంలో బాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పి%శీ%చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన, పీడిత,బడుగు బలహీన వర్గాల హక్కులు, సంక్షేమం కొరకు అంబేద్కర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ ముందు చూపు ద్వారానే సాధ్యమైందనన్నారు. భారత పజాస్వామ్య మూలలు రాజ్యాంగంలో బాబా సాహెబ్



పొందుపరిచారని, సబ్బండ వర్గాలు సంక్షేమ, రిజర్వేషన్ ఫలాలు పొదందుతున్నారంటే బాబా సాహెబ్ ఆలోచన ద్వారానే సాధ్యం అయిందని తెలిపారు. కావున రాజ్యాంగన్ని రక్షించుకోవాలి కోరారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ తెలుగు ప్రతిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ, చిత్తరి ప్రభాకర్, పోనగంటి రాజన్న మాల మహానాడు అధ్యక్షులు, నర్ర రాజేందర్, బొల్లం విజయ్, నక్క విజయ్, కయితీ శ్రీనివాస్, కల్లపెల్లి దుర్గయ్య మాజీ కౌన్సిలర్, నక్క జీవన్ మాజీ కౌన్సిలర్, దార రమేష్ బాబు, మాజీ ఎంపీపీ జగిత్యాల, బొల్లె శేఖర్, బత్తుల ప్రదీప్ రావు, నక్క గంగారం, పల్లె రవి, దాసరి లచ్చయ్య మాజీ సర్పంచ్, ముద్దమల్ల గంగారం, కండ్ల లక్ష్మణ్, దశండ్ల కమలాకర్, సంకె మహేష్, దాసరి ప్రవీణ్, బొంకటి రవి,గిరిదర్, బత్తుల సంతోష్, బొల్లం రమేష్, బొల్లం అంజి, బొల్లె రాజన్న, తక్కళ్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయిలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త,

# ప్రాణదాత కటుకం గణేష్‌కు ఘన సన్మానం

సూర్య కోరుట్ల ప్రతినిధి

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు, పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ తకోన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18



సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు, కోశాధికారి భాస రాజ్ కుమార్, అల్లే అశోక్, ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందే లక్ష్మీరాజం, గోనె ప్రతాప్, గుద్దేటి నారాయణ, గుద్దేటి గణేష్ మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పేద యువతుల పెళ్ళిళ్ళకి చేయూత

## - కొత్త ప్రతాప్ సంధ్యారాణి దంపతుల దాతృత్వం

సూర్య జగిత్యాల

నిరుపేదలైన మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు యువతుల వివాహాలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు జగిత్యాల పట్టణానికి చెందిన కొత్త ప్రతాప్ సంధ్యారాణి దంపతులు. రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన పేరూరి నాగభూషణం-శంకరమ్మ కూతురు శ్రీ చందన, లక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల సతీష్ చారి-సత్తవ్వల కూతురు శివప్రియ,కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అంకం సంధ్యారాణి-శ్రీనివాస్ కూతురు సోనీ అనే ముగ్గురు పేద యువతిల వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన



వారి బంధువులు సత్య సాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, వీలైన సహాయం అర్థించడం జరిగింది. సత్య సాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు కొత్త ప్రతాప్-సంధ్యారాణి వారి 50వ పెళ్ళిరోజు గోల్డెన్ జూబిలీ జరుపుకుంటున్న సందర్భంగా 9 మంది బీద అమ్మాయిల పెళ్ళికి సహకరంచడానికి ముందుకు వచ్చారు. ఈ దంపతుల ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహంనకు కావ లసిన ముఖ్య వస్తువులైన దాదాపు మొత్తం 45,000 రూపాయల విలువ గల ఒక్కొక్కరికి 15,000 రూపాయల విలువ బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం,చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే ఇరువై ఐదు కేజీల బియ్యం ను ఒక్కొక్కరికి అందచేయడం జరిగింది. గొప్ప సంకల్పాన్ని చేసుకొని పేదలకు అండగా నిలుస్తున్న వీరిని సంస్థ తరపున చిరు సత్కారం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, నలమాస్ రాజశేఖర్, మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ, బట్టు శ్రీలత, జిల్లా లక్ష్మి, పూటూరి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడు కుటుంబానికి అండగా స్నేహితులు

సూర్య పెగడపల్లి



తమతోపాటు కలిసి చదువుకున్న స్నేహి తుడు అనారోగ్య కారణాల వల్ల మరణిం చగా అతని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన చెవుల మల్లేష్ అనారోగ్య కారణాల వల్ల గత పది రోజుల క్రితం మరణించాడు. మల్లేష్ కుమారులు చిన్నవారు కాగా,కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిసి 2008 ఎస్సెస్సి బ్యాచ్ స్నేహితులు ఆదివారం రోజున 16,600 రూపాయలను మల్లేష్ భార్య పిల్లలకు అందజేసి భవిష్యత్తులో మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాయం అందజేసిన వారిలో బాల సాని సాయి కుమార్, బత్తినీ శేఖర్,పెంట చిరంజీవి,కొమాకుల నాగరాజు, క్యాస తిరుపతి,బొమ్మెల్ల చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

## గుడికోటను సందర్శించిన డైరెక్టర్ వేణు

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం పంచముఖ లింగేశ్వరాలయంను సినిమా డైరెక్టర్ బలగం వేణు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వేణును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ఏనుగందుల శ్రీనివాస్ సాంబార్ శ్రీనివాస్,మంతెన మహేందర్ రెడ్డి,సంకోజి అశోక్,బత్తిని నిరంజన్ గౌడ్,గట్టుపల్లి శ్రీనివాస్, తిరుమలగిరి వెంకట నరసయ్య,కొత్తపెల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌కు నివాళులర్పించిన జువ్వాడి బ్రదర్స్

సూర్య కోరుట్ల రూరల్



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శనివారం పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతుల్లో వీర మరణం పొందిన జవాన్ బానోత్ మురళి నాయక్, మృతికి సంతాపకం తెలియజేస్తూ కొవ్వొ త్తులతో నిరసన తెలిపిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు, ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు, కోరుట్ల వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న డిసిపి భాస్కర్

సూర్య మల్యాల



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం మంచిర్యాల డిసిపి భాస్కర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, సునీల్ కుమార్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

సోమవారం 12 మే 2025 5


# రైతులు అధైర్యపడవద్దు... అండగా ఉంటా...

### - తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి - కేంద్రాల్లో అందుబాటులో టార్పాలిన్ కవర్లు

### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



అకాల వర్షాలకు తడిచిన ధాన్యంతో రైతన్నలు అధైర్యపడవద్దని అండగా ఉంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే ధాన్యం రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని, రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని, తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. కొనుగోలుచేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ చైర్మన్ జడల సురేందర్, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, అమ్రేశ్, పాగాల శ్రీకాంత్, మసూద్, నదీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలను

# రాష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి

### - డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్‌గా, నిలిచిన ఐదుగురు 10వ తరగతి విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ (పా) మరియు, సొసైటీ అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో 10వ తరగతి చదివిన 500 మంది విద్యార్థులలో, 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. శ్రీనివాస్ వివరించారు. కుమారి కే.అష్మిత సెక్టర్-3 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని వివరించడం జరిగింది. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో ఎస్.కే. ఆలియా తన్వీర్, సనా, విశాల్, యువన్, వర్ధన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులకు ఆశీర్వదించడం జరిగింది.



రాబోయే 2025-2026 ఎకడమిక్ ఇయర్లో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితములు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని డైరెక్టర్ (పా) ఎస్ సి ఈ ఎస్ సెక్రెటరీని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరడం జరిగింది. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని సి అండ్ ఎండి యన్ బలరాం నాయక్ విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎద్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కే సునీల్ కుమార్, సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికి సహాకరించండి

**- ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించిన కోరుట్ల ఎమ్మెల్యే**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆదివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గం లోని పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ త్వరగా పూర్తిచేయాలని కోరారు. మెట్‌పల్లి పట్టణంలో ఒక మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మించాలని,కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కాన్ మిషిన్ ఏర్పా టు చెయ్యాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తయి నెలలు గడుస్తున్న అందులో వైద్యుల కొరత ఉన్నందున వైద్యులను నియమించాలని కోరారు. మల్లాపూర్, ఇబ్రహీం పట్నం, మెట్‌పల్లి, కోరుట్ల నాలుగు మండలాలకు అంబు లెన్సులు కావాలని తెలిపారు. కోరుట్ల పట్టణంలో గల వంద పడకల ఆసుపత్రిలో అవసరమ య్యే పరికరాలను త్వరితగతన అందజేయాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

## చీఫ్ జస్టిస్‌ను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సుజోయ్ పాల్‌ను ఆదివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడికి రామగుండం ఎన్టీపీసీ జ్యోతిభవన్‌లో బస చేసిన చీఫ్ జస్టిస్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, కార్యవర్గ సభ్యులు రాగం శ్రీధర్ శాలువతో సన్మానించి పూల బోకె అందజేశారు. ఈ సందర్భంగా శారదానగర్ లో నిర్మిస్తున్న నూతన కోర్ట్ భవనాలకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలని ఆయనకు విన్నవించారు. వెంటనే చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ సానుకూలంగా స్పందించినట్లు తౌటం సతీష్ తెలిపారు.

## సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో తనిఖీలు

**సూర్య ఓదెల**



భారత సరిహద్దులలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ ఝా పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ ఆదేశాల మేరకు పెద్దపెల్లి ఏసిపి జి.కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సుబ్బారెడ్డి పర్యవేక్షణలో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఓదెల, కోలనూర్, పొత్కాపల్లి రైల్వే స్టేషన్లలో బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో లగేజ్, బ్యాగులను తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్ల తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే పోలీసు వారికి తెలియపరచాలని, అనుమానస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

## సరస్వతీ పుష్కరాలకు కాళేశ్వరంకు మంథని నుంచి స్పెషల్ బస్సులు

**సూర్య మంథని**



ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతి నది పుష్కరాలకు స్పెషల్ బస్సులు నడపనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మంథని బస్టాండ్ నుండి కాళేశ్వరంకు ప్రతి రోజు 10 ప్రత్యేక బస్సులు నడిపిస్తామని, మంథని నుండి కాలేశ్వరానికి పెద్దలకు140 రూ,ఫుల్ టికెట్, 70 రూపాయలు హాఫ్ టికెట్‌గా నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఫ్రీ బస్సు సౌకర్యం కూడా వర్తించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని పుష్కర స్నానం ఆచరించి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి కృపను పొందాలని కోరారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**సూర్య ధర్మారం**



మండలంలోని పత్తిపాక గ్రామంలో ఆదివారం నాడు వేద పండితులు శ్రీనివాస భారద్వాజా, మహేందర్ భారద్వాజాల అద్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామి కళ్యాణం వైభావంగా కనుల పండగలా జరిగింది స్వామి వారి కళ్యాణం తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. ఉదయం ద్వాజారోహన రక్షాబంధనం కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కేంద్రంలో జరుగతున్న ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపులో క్రీడాకారులకు ఆదివారం సిరిపురం సమ్మరాజు స్పాన్సర్ చేయగా వీటిని ట్రైనీ ఎస్సై స్వాతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములు సహజము అని తెలిపారు.యువత ఎప్పుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుకు, క్రీడల వైపు ప్రయాణం చేయాలి అని తెలిపారు క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. జీవితం లో వ్యాయామం ఒక భాగంగా అలవాటుచేసుకోవాలన్నారు. పదిహేను రోజులు నుండి దాదాపు 80 మంది ఉదయం సాయంత్రం క్రీడాలలో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు, ఠాగూర్ గంట విజయ్,కట్ల శ్రీనివాస్,గుజ్జెటి లవకుమార్ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంత్రి కి వినతి పత్రం అందజేసిన ఫోరం నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ సర్పంచులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహా ను కలిసి గత సంవత్సరం ఫిబ్రవరి నెలలోనే మా యొక్క పదవీకాలం ముగియడంతో, మా పదవీకాలంలో జరిగిన అభివృద్ధి పనులలో డ్రైనేజీలు సిసి రోడ్లు పచ్చదనం పరిశుభ్రత అనేక సంక్షేమ పథకాలలో పెట్టినటువంటి పెండింగ్ బిల్లులను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని దయచేసి ఇప్పటికైన మాజీ సర్పంచ్ల అందరి పై కరుణ చూపించాలని, సత్వరమే 650



కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరినట్లు కోరుట్ల మండల. సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వన తడువుల అంజయ్య తెలియజేశారు. మంత్రి గారితో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, శ్రద్ధతో విని తగు సమయంలో విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ పోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, అంతరంగం సర్పంచ్. బోనగిరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అని మాజీ సర్పంచ్ అంజయ్య, తెలియజేశారు.అనంతరం ఎస్సీ వర్గీకరణపై వివరించారు మంత్రి దామోదర రాజనరసింహను అంబేద్కర్ చిత్రాన్ని చిత్రాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు రాష్ట్ర ఎస్సీ నాయకులు డాక్టర్ భాస్కర్ ,అంజయ్య, పలువురు ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## కోరుట్ల వంద పడకల ఆసుపత్రి తో పాటు నియోజకవర్గఅభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయండి

**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరినరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులు త్వరిత గతి న పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరారు కోరుట్ల పట్టణంలోఅసంపూర్తిగా ఉన్న వంద పడకల ఆసుపత్రి లో వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సిబ్బందిని నియమించడంతోపాటు మెట్టుపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ధర్మపురి పర్యటనకు వచ్చిన మంత్రిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందచేశారువీటితో పాటు మల్లాపూర్ మండలంలోఅంబులెన్సు ను వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోజువ్వడి కృష్ణారావు వెంట కోరుట్ల నియోజకవర్గం యోజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఎర్ర నవీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ ధన్వంతరి ధనలక్ష్మి అమ్మవారి కళ్యాణం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీ ధన్వంతరి ధనలక్ష్మి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్. డాక్టర్.వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ల శంకర్, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ధర్మకర్త భారతాల రాజసాగర్,ఆలయ అర్చకుల చిలుకముక్కు నాగరాజు, చిలకముక్కు విష్ణు, అధ్యక్షులు పాలెపు శంకర్, ధనుంజయ్, విద్యాసాగర్, గుడిసె వెంకటరాజం, తవుటు రాంచంద్రం, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్రవీణ్, సింహాద్రి, మహేష్ తదితరులు మహిళా సమితి సభ్యులు వొద్నాల లత, వడ్ల గట్ల స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, వోద్నాల సునీత పాల్గొన్నారు.

## మైతాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగిత్యాల పట్టణానికి చెందిన వాణి హాస్పిటల్, శ్రీరామ న్యూరో సైకియాట్రి ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యులు ప్రణయ్ రెడ్డి, సంతోష్ కుమార్,స్వాతి 300 మందికి ఉచితంగా వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా ఆస్పత్రుల మేనేజర్లు బి. గోపాల్ నాయక్,ఎ.విజయ్ కుమార్ నాయకులు గన్నె రాజారెడ్డి,స్థానిక పిఎంపిలు రామకృష్ణ,గంగాధర్,లింగారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారు

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పల్లె గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడిన అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తుందని అందుకు నిదర్శనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అని అన్నారు లబ్ధిదారుల ఖాతాల్లో త్వరలోనే బిల్లులకు సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి అన్నం అనిల్ బలిజ రాజారెడ్డి కొంతమ్ నవీన్ ఎర్ర నవీన్ తదితరులు ఉన్నారు

## నూతన సీసీ రహదారికి రత్నాకర్ రావుపేరు నామకరణం

**- నూతన సీసీరహదారిని ప్రారంభించిన జువ్వాడి సోదరులు**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని అయిలా పూర్ గ్రామంలో నెహ్రూ విగ్రహం నుండి ఎగువ రెడ్డి సంఘం వరకు ఈ జీ ఎన్ ఆర్ నిధుల నుండి 40 లక్షల రూపాయలతోసీసీ రహదారికి మంజూరు కాగా ఆ రహదారి నిర్మాణం పూర్తి కాగ శనివారం రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు లు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి రోడ్డున ప్రారంభించి అనంతరం రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రహదారిగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు ,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ,పలువురు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజేత శేఖర్ 11 జట్టు

**సూర్య, కొడిమ్యాల**



ఆదివారం.కొడిమ్యాల మండల కేంద్రంలో గత పన్నెండు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరగగా 11స్టార్స్ టీం పై శేఖర్ 11టీం గెలుపొందగా అనంతరం గెలిచినా జట్టుకు డి ఎస్ పి రఘుచంద్ర చేతులమీదుగా బహుమతి అందించారు. ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ నిర్వహణకు స్పాన్సర్ గా వ్యవహరించిన మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిలివేరి నారాయణ,కొడిమ్యాల క్రికెట్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మోహన్ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, రాజేందర్, మల్లేశం,జితేందర్ రెడ్డి క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలి రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని

**-సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు శంకర్**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వీరపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలి ఏగోలపు రాములు ఉపాధి హామీ పని చేస్తూ ఉండగా హార్ట్ ఎటాక్ రావడంతో మరణించారు.కాగా రాములు కుటుంబాన్ని సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా:కాయితి శంకర్,ప్రధాన కార్యదర్శి మెట్టు దాసులు పరామర్శించారు.ఈ సందర్భంగా సంఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టంలో పేర్కొన్నట్లు అన్ని రకాల సౌకర్యాలు పని వద్ద ఏర్పాటు చేయాలని,సరైన సౌకర్యాలు లేక అనారోగ్యానికి గురైనక కార్మికులు అనేక ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏగోలపు రాములు అత్యంత దయనీయ పేదరికంలో ఉందని,అతని కుటుంబాన్ని తక్షణమే ఆదుకుంటూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ చట్టంలో పేర్కొన్నట్లు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం నిర్వహణ కూలీల సౌకర్యాల పట్ల ప్రత్యేకమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.సమతా సైనిక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్ మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని,ఇంటి నిర్మాణం తోపాటు ప్రత్యేకమైన ఉపాధి కల్పన అవకాశాలు చేపట్టాలని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర నరేష్ , చింతకుంట సాయి కుమార్, నర్సయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా సురేష్ ఎన్నిక

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రామ్ నగర్ గంగపుత్ర సంఘ శాశ్వత గౌరవ అధ్యక్షుడు మాడ వే ని నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా మాడవేని సురేష్, ఉపాధ్యక్షుడిగా గడ్డం అశోక్, ప్రధాన కార్యదర్శిగా దుప్పల రాజు ,సహాయ కార్యదర్శిగా తోకల శ్రీనివాస్ ,క్యాషియర్గా దువ్వాళ లింగయ్య, కో లకానిగా దేశమేని రాజు ,రైటర్గా దేశమేని ప్రశాంత్ లను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.

## మంత్రి ని సన్మానించిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లి నర్సయ్య, యువజన కాంగ్రెస్ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల సందీప్, మోహన్ రావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజర్ల రాజయ్య తదితరులు ఉన్నారు.

## వైద్య ఆరోగ్య సేవలు మెరుగుపరచండి

**- మంత్రికి వినతి పత్రాన్ని అందించిన విప్, ఎమ్మెల్యే**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కు అవసరమైన డ్రగ్స్ పెండింగ్ బిల్లు మంజూరు, జిల్లా కేంద్రంలోనిప్రధాన ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ రిపేర్ చేసి ప్రజలకు అవసరమైన వైద్య ఆరోగ్య వసతులను కల్పించాలని కోరుతూ ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులుఅడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందించారు ఆదివారం జగిత్యాలకు వచ్చిన మంత్రిని కలిసి జగిత్యాల నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు వైద్య ఆరోగ్య సేవలు నిమిత్తం 2 ప్రైమరీ హెల్త్ సెంటర్ లు మంజూరు చేసి,అవసరమైన సిబ్బంది నియామకం చేయాలని కోరారు.మెడికల్ కళాశాల విద్యార్థులకు 3 బస్ లు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

## దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే
# భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు
### - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య గన్నేరువరం**




నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని,వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు.ఆదివారం గన్నేరువరం మండల కేంద్రంలోని ముదిరాజుల భవన్‌లో సీపీఐ మండల 3వ మహాసభ చొక్కల శ్రీశైలం అధ్యక్షతన జరిగినది. మహాసభ ప్రారంభ సూచికగా ముందు ఏర్పాటు చేసిన సీపీఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు ఎవదుస్తున్న పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నాడని, నిరుద్యోగం పెరిగిపోయిందని, ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటలై నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, నల్ల డబ్బు వెనక్కు తీసుకరాకపోగా బడా పెట్టుబడిదారులకు అనేక రాయితీలు కల్పిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి జరగడం దురదృష్టకరమని, బిజెపి పరిపాలన వైఫల్యం కొట్టొచ్చు నట్టు కనబడిందని అందుకు నైతిక బాధ్యత నరేంద్ర మోడీ, అమిత్ షాలు వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ పై ఉందని, సంక్షేమ పథకాల అమల్లో అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని, పూర్తి స్థాయి లో రైతులకు రుణమాఫీ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి కితుకు పలికారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభలో AIYF రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, ప్రతినిధులు హాజరయ్యారు. మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి,సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిలు బోయిని మల్లయ్య, పిప్పల కనుకయ్య, కోతి సంపత్, చెరుకు అంజనేయులు, బోయిని తిరుపతి, గాజుల లక్ష్మాన్, నాగయ్య, మండల నాయకులు కూన మల్లయ్య, ఘర్షకుర్తి శ్రీనివాస్, బొమ్మకంటి ఆంజనేయులు, రాపోలు రాజమల్లు, బొమ్మకంటి సాధనందం, బుర్ర శ్రీను, మడికె సంతోష్, తాళ్లపల్లి సంపత్, సాధనందం తదితరులు పాల్గొన్నారు.

# 29 ఏళ్లకు కలుసుకున్న "మిత్రబృందం"
### - ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - గురువులను సన్మానించిన విద్యార్థులు

**సూర్య రామడుగు**



ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 29 ఏళ్లకు వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకే వేదికపై కలిశారు. రామడుగు మండల కేంద్రం లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు చదువుకున్న పాఠశాలలో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఒకేషనల్ ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి రాంబ్రహ్మంలను ఘనంగా శాలువాతో సన్మా నించి వారి నుండి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకా లను మిత్ర సంఘం నెమరు వేసు కున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులం దరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకు న్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మర వేణి తిరుపతి ఆడెపు మనోజ్ కుమార్ శ్రీనివాస్ సంతోష్ ముని కృష్ణ ఆరిఫ్ శ్వేతా సుజాత పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీ కోసం శివాలయంలో నేడు ప్రత్యేక పూజలు

**సూర్య జమ్మికుంట**

భారత సైనికులకు మద్దతుగా వారు విజయం సాధించాలని కోరుకుంటూ సోమవారం పూజలు జరపనున్నారు. జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం శివాలయంలో ఉదయం 9:00 గంటలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అన్నపూర్ణ సేవా సమితి వారు భక్తుల సహకారంతో 108 లీటర్ల పాలతో,108 కొబ్బరికాయలతో విశేష అభిషేకం,కోటి జపము, మహా మృత్యుంజయ జపము నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు హిందూ సాంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో హాజరై భారత సైనికుల కోసం తమ వంతు పూజలు చేయాలని నిర్వాహకులు కోరారు.

## క్రీడాకారులకు మార్కెట్ చైర్మన్ టీ షర్ట్‌ల పంపిణీ

**సూర్య చొప్పదండి**



చొప్పదండిలో జరుగుతున్న చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్ – 4 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా చొప్పదండి పట్టణం లోని 9వ వార్డ్ ఆటగాళ్లకు చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ స్పోర్ట్స్ టి షర్ట్‌లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ క్రీడాకారులను గ్రామ స్థాయి నుండి ప్రోత్సహించాలని అన్నారు. తెలంగాణ బిడ్డలు అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ నాయకులు ఆటగాళ్ళు, యువకులు పాల్గొన్నారు.

## పిఓకేను స్వాధీనం చేసుకోవాలి

**సూర్య హుజురాబాద్**

ఉగ్రవాదాన్ని ఎగదోసే పాకిస్తాన్ దేశం పీడ విరగడ కావాలంటే భారత్ పిఓకేను స్వాధీనం చేసుకోవాలని, లేకపోతే ఉగ్రవాదాన్ని అనచలేమని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రెండు సార్లు పాకిస్థాన్‌ను మట్టు పెట్టె అవకాశం మనకు వచ్చినా అగ్ర రాజ్యం శాంతి సయోధ్యహిత వచనాలతో అప్పటి మన కేంద్ర ప్రభుత్వ పాలకులు ఘోరమైన తప్పిదం చేశారని అన్నారు. ఇప్పుడు ఆపరేషన్ సింధూర్‌తో పాక్ ఉగ్రమూకల అంతమే లక్ష్యంగా పాకిస్థాన్‌తో చేస్తున్న ధర్మ పోరాటంలో కూడా పాకిస్థాన్‌ను మట్టు పెట్టె అవకాశాలు కనబడుతున్నా మళ్లీ అగ్రరాజ్య అమెరికా హిత వచనాల తో భారత్ వెనకడుగు వేయడాన్ని మెజారిటీ దేశ ప్రజలు హర్షిం చలేక పోతున్నారని అన్నారు. పాకిస్థాన్ దుష్ట కుయుక్తులతో మళ్లీ మనం మోస పోకుండా పాక్ ఆక్రమించుకున్న ఆక్రమిత కాశ్మీర్‌ను తక్షణం తిరిగి స్వాధీనం చేసుకుని పాకిస్థాన్‌కు మనదేశం తగిన గుణపాఠం చెబితేనే సీమాంతర ఉగ్రవాదానికి తెర పడుతుందని ఆయన అన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది అని విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం ఒక పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, పాఠశాలలకు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్లు ఇస్తున్నారని వాటిపై తక్షణమే ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

## నిత్యవసర సరుకులు వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద డయాలసిస్ పేషెంట్‌కి కుటుంబ పోషణకు అవసరాల నిమిత్తం మమ్మల్ని సంప్రదించగా చిన్నారి సుధేష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాగు, నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యమునా శ్రీధర్ చిన్నారి సుధేష్ణ పాల్గొనడం జరిగింది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి
### - మున్సిపల్ కమిషనర్ నాగరాజు

**సూర్య చొప్పదండి**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదం చేస్తాయని మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు.చొప్పదండి మండల కేంద్రములో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించే చొప్పదండి ప్రీమియర్ లీగ్(సిపిఎల్) సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ఇప్పనపెల్లి హరికిషన్ యు పి ఎస్ గ్రౌండ్‌లో చొప్పదండి మున్సిపల్ కమిషనర్,మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు.మొదట స్థానిక నాయకులు, క్రీడాకారులతో కలిసి దేశ భద్రతలో భాగంగా యుద్ధ భూమిలో వీరమరణం పొందిన జవాన్లకు మౌనం పాటిస్తూ ఘన నివాళి అర్పించారు.అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, మహేషుని మల్లేశం, మునిగాల చందు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠగా హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉండే వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలకు భారీ ఎత్తున వాకర్స్ పోటీ పడుతుండటంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించగా ఆదివారం నామినేషన్ల పరిశీలన జరిగినట్లు నామినేషన్లు ఏవి తిరస్కరణకు గురి కాలేదని ఎన్నికల అధికారులు ఇలాసాగరం వీరస్వామి, వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, పలకల ఈశ్వర్ రెడ్డిలు తెలిపారు. అధ్యక్షులుగా వేముల గోవర్ధన్, ఎంపటి సతీష్, కొమురవెల్లి హరిప్రసాద్‌లు నామినేషన్లు వేశారని వారు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవి కోసం బుర్ర కుమార్, ఎం.ఎ. మతిన్, మక్కపల్లి రమేష్, కోశాధికారిగా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, చిట్టంపల్లి సృజన్, తేజస్వి రాజ్, ఉపాధ్యక్షులుగా మండల యాదగిరి, మామిడి పెల్లి సారయ్య (సాయి), సంయుక్త కార్యదర్శిగా కుడికాల ప్రభాకర్, కోట సంపత్, కార్యవర్గ సభ్యులుగా కుడికాల ప్రభాకర్, కందల రమేష్, ముషం రాజేంద్రం, తెలుకుంట్ల వేణులు నామినేషన్లు వేశారని, సోమవారం మధ్యాహ్నం వరకు ఉపసంహరణకు గడువు ఉందని, ఉపసంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని, ఈనెల 18న రెండు బూతుల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన భోగ రాములు, కోడెపాక దుర్గప్రసన్న ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా మృతుల కుటుంబాలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం పరామర్శించి భోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, మ్యాకమల్ల అశోక్, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్య తేజారెడ్డి, ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని, తాళ్లపల్లి అంజి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భూనిలా సహిత శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ బూనీల సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆదివారంఅంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఆలయ ఈఓ వినోద్ కుమార్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సంాలుగా స్వామీ వారి కళ్యాణ మహోత్సవం పాల్గొంటున్నానని, మన సనాతన ధర్మాన్ని కపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వామీ వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయుంారోగ్యాలతో ఉండాలని, లక్ష్మి నరింహస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే పనులు రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి నిర్విఘ్నులు తలెత్తకుండా ఉండాలని స్వామి



వారిని వేసుకున్నారు. నాంపల్లి గుట్టపై కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. రాచకొండ రామాచార్యులు సంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించగా రాజన్న ఆలయ అర్చకులు విజయ సింహాచారి, రామకృష్ణ చారి హర్షవర్ధనా చారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీకి చెందిన (కోదండ రామాలయం) సజ్జప్ప కళాక్షేత్రం,సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీవారి నాట్య (నృత్యాలు) అందరినీ అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే వారిని అభినందించి సన్మానించారు. నాంపల్లి గుట్టపై ఐదు రోజులపాటు జరిగే కళ్యాణ మహోత్సవానికి దాతలుగా తోపుచెర్ల శ్రీనాథ్ స్వాతి దంపతులు, వరంగల్ కు చెందిన వాస్తవ్యులు వ్యవహరించారు. (ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉంటున్నారు.) భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి జల ప్రసాదం పేరిట రాసమడుగు నర్సింగారావు ముస్తాబాద్ వారు అందజేశారు. భక్తుల సౌకర్యార్థ ఆలయం మెట్ల వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్,అశోక్,ఈఈ రాజేష్,డిఈ మహిపాల్ రెడ్డి,సూపరిడెంట్లు వెంకటరాజు,పూజిత,నాంపల్లి గుట్ట ఆలయ ఇన్చార్జి నరేందర్ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500 పైగా భక్తులు పాల్గొనగా కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.

# రోగుల పాలిట ప్రత్యక్ష దేవతలు నర్సులు

## - అత్యవసర చికిత్స అందించడంలో నర్సుల పాత్ర కీలకం - కోవిడ్ బాధితులకు ప్రాణాలకు తెగించి సేవలు

## - నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో రేయింబవళ్ళు రోగులను,ప్రమాద భాదితులను కంటికి రెప్పలా కాపాడుతూ ,వారి బాగోగులు చూస్తున్నది నర్సులనేది జగమెరిగిన వాస్తవం. వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి. కాలిన గాయాలతో దవాఖానా లకు వచ్చే భాదితులు అయినా,రోడ్డు ప్రమాద క్షత గాత్రులు అయినా,పురిటి నొప్పులతో వచ్చే గర్భిణీ లైన,మరింకేవరి కయినా తోబుట్టువులు, తల్లుల్లాగా మొదట సేవలు అందించేది వాళ్ళే. కరోనా మహమ్మారి వైరస్ పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చిన కోవిడ్ బాధితులకు నర్సులు తమ ప్రాణాలను లెక్క చెయ్యకుండా వైరస్‌ను ఎదురొడ్డి ఎందరికో ప్రాణాలు పోశారు.కనిపించే దేవతలు గా నిలిచారు. సోమవారం అంతరాజతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆ వీర వనితలకు సెల్యూట్ కొడదాం

### - నైటింగేల్ పుట్టిన రోజును నర్సుల దినోత్సవంగా గుర్తింపు

నర్సు వృత్తి గౌరవానికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు 1820 మే 12 వ తేదీ.1854 లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38మంది నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్క చేయక అందించారు. అందుకు ఆ బృంద నాయకురాలు నైటింగేల్ మార్గ దర్శకురాలు. నిరంతరం దాడులు జరుగుతున్న వేరవక రాత్రి అంతా సేవలు అందించేందుకు దీప%శీ% పట్టుకొని తిరిగేది. దీంతో ఆమెను లేడీ విత్ ద ల్యాంప్ అని పిలిచే వారు. ఇంటర్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి ఈ రోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపు కుంటున్నారు. నైటింగేల్ చేసిన త్యాగ పూరితమైన కృషి ఫలితంగా నేడు నర్సు వృత్తి కొనసాగడం మే కాదు.వైద్య రంగానికి వన్నె తెచ్చింది.



### నర్సులుగా పిలువబడుతున్న వారిని నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించిన ప్రభుత్వం

ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న నర్సులను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తిం చింది.దీంతో వారికి ప్రజల్లో గౌరవం లభించి ంది. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పని చేసి ఇటీవల రాయికల్ కు బదిలీ అయిన హెడ్ నర్సు ప్రమిత కు రాష్ట్ర స్థాయి వైద్య సేవా పురస్కారం అందుకున్నారు.ఈ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్లోరేన్స్, లలిత మేరీ లు ఉత్తమ నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు పొందారు.జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలువురు నర్సింగ్ ఆఫీసర్లు ,ఏ.ఎన్.ఎం.లు సైతం ఉత్తమ సేవలు అందిస్తున్నారు.

### - 6956 నర్సింగ్ పోస్టులకు నియామకాలు

కొత్త నర్సుల అవసరం గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి2024 జనవరి 31 న ఎల్.బి.స్టేడియంలో 6956 మందికి నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు నియామక పత్రాలు అందజేశారు. ప్రతి కుటుంబానికి మీరే డాటర్లు ,డాక్టర్లు అని కొత్తగా నియమకమైన నర్సింగ్ ఆఫీసర్లకు సూచించారు .

### నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు స్థిరీకరించాలి

**- హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, టీ బీసీ ఉద్యోగుల జేఏసీ**

నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు కొత్త పీఆర్.సి.లో ఫిట్మెంట్ 50 శాతం పైగా పెంచుతూ స్థిరీకరించాలి. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి.రిస్క్ ,తదితర భత్యాలు పెంచాలి.నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయమ్మ, మరియమ్మ, నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ రుదావత్ తదితరులు సైతం పీఆర్ సీ చైర్మన్ ను కోరారు.నర్సులు తమ ప్రాణాలకుతెగించి సేవలు చేస్తారు. రోగులను ,ప్రమాద భాదితులను అమ్మలా,అక్కలా ,చెల్లెమ్మలా కష్టకాలంలో రక్షిస్తుంటరు. నర్సుల ంటే కొందరు చులకన భావంగా చూస్తుంటారు, వారు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించాలి.నర్సింగ్ ఆఫిసర్లను గౌరవంగా చూడాలి.

# హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలకు భారీగా నామినేషన్లు

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల కోసం శనివారం చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 8 పదవులకు గాను 16 మంది నామినేషన్లు వేసినట్లు వారు తెలిపారు. అధ్యక్షులుగా వేముల గోవర్ధన్, ఎంపటి సతీష్ కుమార్, కొమురవెల్లి హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా బుర్ర కుమార్, యం.ఎ. మతిన్,మక్కపల్లి రమేష్ కోశాధికారి గా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, చిట్ట%శీ%పల్లి సృజన్ తేజస్వి రాజ్ఉపాధ్యక్షుడు గా మండల యాదగిరి, మామిడి పెల్లి సారయ్య (సాయి), సంయుక్త కార్యదర్శి గా కుడికాల ప్రభాకర్,కోట సంపత్ కార్య వర్గ సభ్యులుగా కుడికాల ప్రభాకర్ , కందల రమేష్, ముషం రాజేంద్రం, తేలుకుంట్ల వేణులు నామినేషన్లు వేసినట్లు వారు తెలిపారు. ఎన్నికలు ఈనెల 18న జరగనున్నట్లు వారు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద దిక్కు

## - ఆయన అసలైన కాంగ్రెస్ వాది

## - మంత్రి దామోదర రాజనర్సింహ ఆసక్తికర వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి ఆయన పెద్ద దిక్కు అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల జగిత్యాల జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రాత్రి ధర్మపురి విచ్చేసిన మంత్రి రాజనర్సింహా ఆదివారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సేవలు, ఆసుపత్రుల బలోపేతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్ లతో కలిసి మంత్రి రాజానర్సింహ చేరుకొని కొంత సేపు ముచ్చటించారు.ఈ సందర్బంగా విలేకరులు జగిత్యాలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తాజా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల మధ్య వార్ నడుస్తుందన్న ప్రశ్నలకు మంత్రి రాజానర్సింహ సమాధానమిస్తూ మేము జీవన్ రెడ్డి అన్న శిష్యులం, ఆయన కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, పెద్ద అసెట్ అంటూ చెప్పారు. అసలు, సిసలైన కాంగ్రెస్ వాది జీవన్ రెడ్డి, మేము ఆయన శ్రేయోభిలాషులము, పార్టీలో అందరికంటే సీనియర్ నాయకులు, పార్టీకి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు,మంచి ఆలోచన పరుడని జీవన్ రెడ్డిని గురించి మంత్రి రాజానర్సింహ వివరించారు. మేము ఆయన కంటే పార్టీలో జూనియర్లమని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి గురించి పార్టీ ఆలోచిస్తుందని, ఆయనకుమంచి జరుగాలనే ప్రయత్నం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దుర్గయ్య, నక్క జీవన్, రఘువిర్ గౌడ్, గుండా మధు, గిరిధర్, బొల్లి శేఖర్, నాగరాజు, తదితరులున్నారు



# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న గ్రానైట్ లారీ

## - తప్పిన ప్రమాదం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ అవుట్ గేటు వద్ద బస్టాండ్ నుంచి బయటికి వస్తున్న బస్సును తప్పించబోయి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని గ్రానైట్ లారీ ఢీకొంది. శనివారం అర్ధరాత్రి తర్వాత సుమారు రెండు గంటల సమయంలో బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సు బయటకు వస్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ బస్సును తప్పించబోయి ఆర్టీసీ బస్సులు వెనుక నుండి, పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో బస్సులో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారు వారికి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అధిక బరువుతో వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ ఢీకొన్న సంఘటనతో ఆదివారం బస్ స్టాండ్ కు బస్సులు రావడానికి పోవడానికి తీవ్రంగా ఇబ్బంది అయింది. ఆదివారం సాయంత్రం గ్రానైట్ లారీని అక్కడి నుండి పోలీసులు క్రేన్ల సహాయంతో తరలించారు. కాగా గ్రానైట్ లారీలో ఉన్న రాయి అధిక బరువు ఉంటుందని, అంత బరువు ఉన్న రాయిని తీసుకెళ్లడానికి అనుమతి ఉందా అనే ప్రశ్న పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధిక బరువు ఉన్న గ్రానైట్ రాళ్లు తీసుకెళ్తున్న లారీల వల్ల రోడ్లు పాడవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు చేస్తే నిబంధనల మేరకే గ్రానైటు లారీలు రోడ్లపై వెళ్తాయని ప్రజలు అంటున్నారు.

# నిర్వాహణ లేక శిథిలమై పోతున్న.. పశువుల నీటి తొట్లు...!

## - దాహంతో అల్లాడుతున్న పశువులు మూగజీవాలు.. - నిరుపయోగంగా నీటి తొట్లు.

## - పట్టింపులేని అధికారులు

**సూర్య గంభీరావుపేట**

ఎండలు దంచి కొడుతున్నాయి. వేసవి కాలంలో పశువులు మేకలు గొర్రెలు మూగజీవాలు దాహంతో అల్లాడుతున్నాయి. మూగజీవాల దాహం తీర్చడానికి గతంలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నీటి తోట్లు నిర్వహణ లోపంతో మండలంలోని పలు గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నీటితోట్లను నిర్మించారు. మండలంలోని గ్రామాల్లో ఒక్కో గ్రామానికి రెండు మూడు నీటి తోట్లను ఏర్పాటు చేశారు. కేవలం రెండు మూడు గ్రామాల్లో మినహా మిగిలిన గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్నిగ్రామాల్లోని తొట్లలో పిచ్చి మొక్కలు చెట్లు దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో నీటి తొట్ల జాడే లేదు. మండలంలోని ముచ్చర్ల గ్రామంలో నీటి తొట్టి వృధాగా మారి కూలిపోతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎండాకాలం సమీపించి నందున అధికారులు స్పందించి నీటితోట్లను అందుబాటులోకి పశువులకు మూగజీవాలకు నీటి కొరత లేకుండా చూడాలని ఆయా గ్రామాల స్థానిక ప్రజలు కోరుతున్నారు.



### మల్కాపూర్ హనుమాన్ దేవాలయంలో పూజలు

**సూర్య కొత్తపల్లి.**



కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్ లక్ష్మీపూర్ గ్రామ డివిజన్ పరిధిలో హనుమాన్ దేవాలయములో ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా డివిజన్ ప్రజలు పార్టీలకు అతీతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు ,యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కళ్యాణం వైభవంగానిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సరణ నడుమ కళ్యాణం ఘనంగా జరిగింది. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణానికి మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఒడి బియ్యం కానుకలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్యరాయికల్**



రాయికల్ పట్టణం లోని భీమన్నవాడలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పల్లికొండ సుధాకర్,నారాయణ, భగవంతం వంశీ వర్ధన్,పురోహితులు గట్టుపల్లి రమేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ అరవింద్ ను కలిసిన రాయికల్ పట్టణ అధ్యక్షులు

**సూర్యరాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగా నియామకమైన కుర్మా మల్లారెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.రాయికల్ పట్టణ పలు అభివృద్ధి కార్యక్రమాల గూర్చి ఎంపీకి విన్నవించినట్లు పట్టణ అధ్యక్షులు తెలిపారు.

### మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దళిత నాయకులు

**సూర్య జగిత్యాల**



ఎస్సి వర్గీకరణకు కృషి చేసినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు జగిత్యాల దళిత నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ డా. బి. ఆర్. అంబెడ్కర్ చిత్ర పటాన్ని అందజేశారు. జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణకు కృషి చేసినందుకు డా.బి.ఆర్. అంబెడ్కర్ చిత్ర పటాన్ని అందజేసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, అంతర్గం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, హరీష్, TAYS రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ పాల్గొన్నారు.

### రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై మంత్రికి వినతి

**సూర్యరాయికల్**



రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సి.హెచ్.సి నుండి గత 8 సంవత్సరాల క్రితం వైద్య విధాన పరిషత్ పరిధిలోకి చేర్చగా అందుకు తగ్గ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు కావలసిన సదుపాయాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం వినతి పత్రాన్ని అందించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత, సిబ్బంది కేటాయింపు, పరికరాల ఏర్పాటు, భవన సదుపాయం,మౌలిక వసతులు,మరమ్మత్తులు వంటి సమస్యలపై మంత్రికి నాయకులు వివరించారు.రాయికల్ మున్సిపల్, మండల పరిధిలో పెరిగిన జనాభా కనుగుణంగా వైద్య సేవలు అందలేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వైద్య విధాన పరిషత్ పరిధి స్థాయికి తగ్గ హెూదా,వైద్య సేవలతోపాటు ఆస్పత్రికి నిధుల కేటాయింపు, ఆధునీకరణ చేపట్టాలని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి కేటాయించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, ప్రసాద్, జలపతి, సాగర్, సంతోష్, బాలరాజు, ఎంబారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవాలయంలో జరగబోయే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, సునీల్ కుమార్, ఆలయ అర్చకులు, కపింధర్, చిరంజీవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ సంఘం కమిటీ గ్రామ ఎన్నిక

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నామాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా రామడుగు నారాయణ, గ్రామ అధ్యక్షుడిగాతుడుముల అనిల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అక్కెనపల్లి నాంపల్లి, కార్యవర్గ సభ్యులుగా ఆరెల్లి ప్రోచయ్య, దప్పు పోచయ్య, ఆసంపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శి ఎలగందుల విష్ణు, మ్యాక్ష ప్రవీణ్, మల్యాల రాజ్ కుమార్, కొల్లూరు శేఖర్ ఎలగందుల హరీష్, కోశాధికారి కొల్లూరి రమేష్ మంద వేణుగోపాల్, చిర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చోరికి గురైన సెల్ మొబైల్ ఫోన్లు బాధితులకి అప్పగింత

**సూర్య కామ్మర్‌పల్లి**



నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలో ఇటీవల కొన్ని రోజుల క్రిందట చోరికి గురైన రెండు సెల్ ఫోన్ లను కమ్మర్పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్‌లు చోరికి గురైన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిఈఐఆర్ కేసులు నమోదు చేసి సెంట్రల్ ఇక్విప్మెంట్ ఐడెంటిటీ ఇండెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు ఎస్ఐ అన్ని రెడ్డి తెలిపారు.సెల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో ట్రాప్ చేసి తిరిగి దొంగల నుండి మన ఫోన్ మనకు పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### పలు కుటుంబాలకు పరామర్శ

**సూర్యభీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మంద గోవర్ధన వాళ్ళ తాత మంద భూమన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి తన సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షుడిగా కోడె రమేష్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షుడిగా మండ ల కేంద్రానికి చెందిన కోడె రమేష్ ఎన్నికయ్యారు.